నేడు డయల్ యువర్ డీఎం

ఆదిలాబాద్ రూరల్, జనవరి 16 : ఆదిలాబాద్ ఆర్టీసీ డిపోలో ఈనెల 17న ఉదయం 11 గంటల నుంచి 12 గంటల వరకు డయల్ యువర్ డీఎం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు డిపో మేనేజర్ కల్పన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లా ప్రజలు సలహాలు, సూచనలు, ఫిర్యాదులకు 9959226002 నంబర్‌ను సంప్రదించాలని కోరారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

సాంస్కృతిక కళలను కాపాడుకోవాలి

ఆదిలాబాద్ రూరల్, జనవరి 16: అంతరించిపోతున్న సాంస్కృతిక కళలకు పూర్వ వైభవం తీసుకువచ్చేందుకు నిర్వాహకులు చేస్తున్న కృషి అభినందనీయమని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు సుహాసిని రెడ్డి అన్నారు. ఆదిలాబాద్ పట్టణంలోని మంథనం ఒక సంకల్పం కళా సాంస్కృతిక వేదిక ఆధ్వర్యంలో జరుగుతున్న జడ కొప్పు కోలాటం కార్యక్రమాన్ని ఆమె సోమవారం రాత్రి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించి నిర్వాహకులతో కలిసి వీక్షించారు. జడ కొప్పు కోలాటం అందరినీ ఆకట్టుకున్నది.

ఉర్సుకు సిద్ధమవుతున్న అంకోలి దర్గా

ఆదిలాబాద్ రూరల్, జనవరి 16: ఆదిలాబాద్ రూరల్ మండలంలోని అంకోలి గ్రామ శివారులో సదుల్లాబాబా దర్గాలో ఈనెల 25న ఉత్సవాలు జరుగనున్నాయి. ఇందుకోసం దర్గా ముస్తాబవుతోంది. ప్రతి ఏడాది నిర్వాహకులు మంగారపు మల్లేశ్ ఆధ్వర్యంలో ఉత్సవాలు నిర్వహించే ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచే కాకుండా మహారాష్ట్ర నుంచి కూడా పెద్ద ఎత్తున భక్తులు తరలివస్తారు. ఉర్సులో ఫకీర్ల విన్యాసాలు గగుర్పొడిచేలా ఉంటాయి.

ముగిసిన అక్షింతల పంపిణీ

బోథ్, జనవరి 16: సోనాల గ్రామంలో అయోధ్య శ్రీరాముల వారి అక్షింతల పంపిణీ ముగిసింది. కార్యక్రమంలో రామాలయ కమిటీ అధ్యక్షుడు జీవీ రమణ, ప్రధాన కార్యదర్శి రామగిరి శ్రీనివాస్, రామ జన్మభూమి తీర్థ క్షేత్రం ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

ముస్తాబైన శ్రీరామాలయం

ఈనెల 22వ తేదీన అయోధ్య శ్రీసీతారామచంద్రస్వామి వారి విగ్రహ ప్రతిష్ఠాపన, ప్రాణ ప్రతిష్ఠాపనను పురస్కరించుకొని సోనాల శ్రీరామాలయాన్ని ఆలయ కమిటీ సభ్యులు రంగురంగుల విద్యుద్దీపాలతో అలంకరించారు.

అడానేశ్వర్ మహారాజ్ పూజలు

భీంపూర్, జనవరి16: మండలంలోని కరంజి(టి), గోముత్రి, అంతర్గాం, గుబిడి తదితర గ్రామాల్లో మంగళవారం అడానేశ్వర్ మహారాజ్ (దాదాజీ) పుణ్యతిథి నిర్వహించారు. ఈ సందర్భంగా దాదాజీ చిత్రపటానికి విశేష పూజలు చేశారు. వ్యసన విముక్తికి అడానేశ్వర్ మహారాజ్ చేసిన సేవలు గుర్తు చేసుకున్నారు. మహా అన్నదానం చేశారు. సర్పంచులు జీ స్వాతిక, బక్కి లలిత, నిమ్మ వేణు యాదవ్, ఎల్పుల ప్రతాప్, శిష్యులు గుండా ప్రకాశ్, మాద ఉద్ధవ్, ప్రమోద్, విజయ్, నారాయణరావ్ దేశ్‌ముఖ్, అరిపెల్లి నారాయణ సహా వందలాది మంది భక్తులు పాల్గొన్నారు.

పిప్పర్‌వాడ టోల్‌ప్లాజా కార్యవర్గం

జైనథ్, జనవరి 16: మండలంలోని పిప్పర్‌వాడ టోల్‌ప్లాజా సిబ్బంది మంగళవారం కొత్త కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షుడిగా అకునూర్ సంతోష్, కార్యదర్శిగా బేన్ విలాస్, కోశాధికారిగా మన్నే రాకేశ్, ఉపాధ్యక్షుడిగా మేకల రమేశ్ యాదవ్, సహాయ కార్యదర్శిగా నారంశెట్టి పురుషోత్తం, సభ్యులుగా షేక్ లతీఫ్, అర్గుల ఆశన్న ఎన్నికయ్యారు. అధ్యక్షుడు అకునూర్ సంతోష్ మాట్లాడుతూ కార్మికుల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తామన్నారు.

ఈ నెల 20 లోగా దరఖాస్తు చేసుకోవాలి

ఎదులాపురం,జనవరి 16: తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థలో 2024-25 విద్యా సంవత్సరానికి 5వ తరగతిలో ప్రవేశాల కోసం ఈనెల 20 దరఖాస్తు చేసుకోవాలని రీజినల్ కోఆర్డినేటర్ కొప్పుల స్వరూపారాణి ఒక ప్రకటనలో తెలిపారు. టీఎస్‌డబ్ల్యూఆర్, టీటీడబ్ల్యూఆర్, ఎంజేపీ, టీబీసీడబ్ల్యూఆర్, టీఆర్‌ఈఎల్ సొసైటీల్లో 5వ తరగతిలో ప్రవేశాలు చేసుకోవాలన్నారు. ఇదివరకు దరఖాస్తు చేసుకోని అభ్యర్థులు ఎవరైనా ఉంటే వెంటనే అన్‌లైన్‌లో దరఖాస్తులను http:// tgcet.cgg.gov.in, tswreis.ac.in, mjptbcwreis.telangana.gov.in, tgtwgurukulam.telangana.gov.in సమర్పించాలన్నారు.

నిందితుల రిమాండ్

గుడిహత్నూర్, జనవరి 16: గుడిహత్నూర్ మండలంలోని కొల్హారి గ్రామానికి చెందిన బెదాడే శంకర్‌పై ఇటీవల జరిగిన హత్యాయత్నం కేసులో ఐదుగురిని సోమవారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ సయ్యద్ ఇమ్రాన్ తెలిపారు. తనతోపాటు తన కుటుంబ సభ్యులు అనారోగ్యం బారిన పడడానికి బావ బెదాడే శంకర్ మంత్రాలు చేస్తున్నాడన్న నెపంతో కొల్హారి గ్రామానికి చెందిన కానిస్టేబుల్ సిందె లక్ష్మణ్ హత్య చేయడానికి పూనుకున్నాడు. మండలంలోని మన్నూర్ గ్రామానికి చెందిన రోహన్ అనే యువకుడితో మూడు నెలల క్రితం సంప్రదించి, రూ. 3 లక్షలకు ఒప్పందం కుదుర్చుకున్నాడు. రూ. 50 వేలు అడ్వాన్స్‌గా ఇచ్చి, మిగిలిన రెండున్నర లక్షలు పని పూర్తయిన తర్వాత ఇవ్వడానికి అంగీకారం కుదుర్చుకున్నారు. రోహన్‌తో పాటు గౌతమ్, ఉత్తమ్, రాజు కలిసి శనివారం కొల్హారి గ్రామ శివారులో మేకలు మేపుతున్న శంకర్‌పై గొడ్డలితో దాడి చేసి పరారయ్యారు. వారిని ఆదివారం సాయంత్రం అదుపులోకి తీసుకొని విచారించగా, నేరం ఒప్పుకున్నారని ఎస్ఐ సయ్యద్ ఇమ్రాన్ తెలిపారు. రోహన్‌కు సహకరించిన మహారాష్ట్రకు చెందిన రాజు, ఇచ్చోడ మండల కేంద్రానికి చెందిన గౌతమ్, ఉత్తంతో పాటు కీలక సూత్రధారి సిందె లక్ష్మణ్‌ను సోమవారం అరెస్టు చేసి రిమాండ్‌కు పంపినట్లు ఎస్ఐ తెలిపారు.

మహదేవ్ జాతరకు ఆహ్వానం

ఉట్నూర్ రూరల్, జనవరి 16: మండలంలోని సాలేవాడ(కే) గ్రామంలో మహదేవ్ జాతరకు రావాలని బీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షుడు ధరణి రాజేశ్‌ను ఆలయ కమిటీ చైర్మన్ సల్గర్ రవీందర్ మంగళవారం ఆహ్వానించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ మండలంలో జాతరలో భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తూ, సమస్యలు రాకుండా చూడాలని రాజేశ్‌ను కోరారు.

కిడ్నీ బాధితుడికి ఆర్థిక సహాయం

బోథ్, జనవరి 16: మండల కేంద్రంలోని భగత్‌సింగ్ కాలనీకి చెందిన ఆవునూరి కార్తీక్ కొంత కాలంగా కిడ్నీ సంబంధిత సమస్యతో బాధపడుతున్నాడు. ఈ విషయం తెలుసుకున్న సామాజిక సేవకుడు మీర్ ఇర్షద్ అలీ వైద్య ఖర్చుల కోసం రూ.5 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. దాతలు ముందుకు వచ్చి నిరుపేద యువకుడి కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు.

ఎస్పీని కలిసిన విజయ డెయిరీ మాజీ చైర్మన్

ఎదులాపురం,జనవరి16: ఎస్పీ గౌస్ అలాంను మంగళవారం విజయ డెయిరీ మాజీ చైర్మన్ లోక భూమారెడ్డి , చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు సమీరుల్లాఖాన్, దశరథ్, డీసీపీవో రాజేంద్రప్రసాద్ వేర్వేరుగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

బీసీ సంక్షేమ సంఘం నాయకుల ఆధ్వర్యంలో..

జిల్లా ఎస్పీ గౌస్ ఆలంను మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు. బీసీ సంఘం జిల్లా అధ్యక్షప్రధాన కార్యదర్శులు చిక్కాల దత్తు, కలాల శ్రీనివాస్, గౌరవఅధ్యక్షుడు పోతారం నర్సాగౌడ్, కోశాధికారి అంజయ్యకుమార్, సభ్యులు శ్రీనివాస్ గౌడ్, నవీన్ యాదవ్, అశోక్, సత్యనారాయణ, విజయ్, శ్రీనివాస్, వేణు, రాము, అశోక్, రమేశ్ బాబు, నాయకురాళ్లు ఉమా మహేశ్వరి, కృష్ణవేణి ఉన్నారు.

నెరవేరిన దశాబ్దాల కల

- రూ 17 కోట్లతో బోథ్-నిగిని రోడ్డు నిర్మాణం
- కేసీఆర్ సర్కారు హయాంలో పూర్తయిన పనులు
- తీరిన వాహనదారుల కష్టాలు

బండి నడపాలంటే ఇబ్బందయ్యేది...

మా గ్రామం నుంచి బోథ్‌కు మోటార్ సైకిల్ పై రావడానికి ఇబ్బందయ్యేది. ఏ గుంత ఎంత లోతు ఉందో రాత్రి పూట తెలిసేది కాదు. వానకాలంలో అయితే చెప్పరాని ఇబ్బంది ఎదురయ్యేది. నిత్యం మోటార్ సైకిల్ ప్రమాదాలు చోటు చేసుకునేవి. ఇప్పుడు రోడ్డు బాగవడంతో బైక్‌పై సునాయాసంగా వచ్చి వెళ్తున్నాం. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో మా బాధలు తొలిగిపోయాయి.

- రాథోడ్ ఆత్మారాం, ద్విచక్ర వాహనదారుడు, బాబెరతండా

గుంతలమయ రోడ్డుతో అవస్థలు పడ్డాం..

బోథ్ నుంచి నిగిని వరకున్న మొత్తం రోడ్డు గుంతలమయంగా ఉండేది. ఎన్నో అవస్థలు పడినం. ఆటో నడపడానికి వీలు లేకుండా ఉండేది. రిపేర్లు చేయించుకోవడానికే మిగిలిన డబ్బులు పోయేవి. ప్రయాణి కులు కూడా ఆటోలో కూర్చుండడానికి ఇబ్బందులు పడేవారు. ఎనిమిది కిలోమీటర్ల దూ రంలోని మర్ల పెల్లికి చేరుకోవడానికి 45 నిమిషాలు పట్టేది. ఇప్పుడు డబుల్ రోడ్డు నిర్మాణంతో ఆటోలు సాఫీగా నడుస్తున్నయ్. నిమిషాల్లోనే చేరుకుంటున్నాం.

- ఎస్కే ఆసిఫ్, ఆటోడ్రైవర్, మర్లపెల్లి

బోథ్, జనవరి 16: ఆ ప్రాంత గ్రామాల ప్రజలు గుంతలమయ రోడ్డుతో అష్టకష్టాలు పడ్డారు. దశాబ్ద కాలంగా రోడ్డు బాగాలేక పడరాని పాట్లు పడ్డారు. రోడ్డు బాగు చేయాలని అప్పటి ప్రభుత్వాలకు మొర పెట్టుకున్నారు. అయినా పట్టించుకోక పోవడంతో రోడ్డు కష్టాలతోనే కాలం వెల్లదీశారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో రోడ్డు నిర్మాణం కోసం నిధులు మంజూరై పూర్తై దశాబ్దాల కళ నెరవేరడంతో సంబురపడుతున్నారు. బోథ్ మండల కేంద్రం నుంచి నిగిని వరకున్న 14 కిలోమీటర్ల డబుల్ రోడ్డు నిర్మాణం కోసం రూ.17 కోట్ల సీఆర్ఎఫ్ నిధులు మంజూరయ్యారు. 2021 సంవత్సరంలో పనులు మొదలయ్యాయి. పనులు చేజిక్కించుకున్న గుత్తేదారు సకాలంలో పనులు చేపట్టకపోవడంతో కొంత మేరకు ఆలస్యమైనా ఇటీవల పూర్తయ్యాయి. ఇదివరకున్న సింగిల్ లైన్ రోడ్డును డబుల్ రోడ్డుగా మారుస్తూ నిర్మాణం చేపట్టారు. రోడ్డుకు ఇరువైపులా తవ్వకంతో పాటు గ్రావెల్ పోయడం, జీఎస్‌బీ, డబ్ల్యూఎంఎం, వెట్‌మిక్స్ వేసి రూలర్‌తో తొక్కించడం, బీటీ టాప్ లేయర్ వేసే పనులు పూర్తి చేశారు. మధ్యలో అవసరమున్న మూడు చోట్ల పైపు కల్వర్టులు, మరో మూడు చోట్ల శ్లాబ్ కల్వర్టులు, మూడు చోట్ల బాక్స్ కల్వర్టుల పనులు చేపట్టారు. డబుల్‌రోడ్డుకు ఇరువైపులా అవసరమున్న చోట గ్రావెల్ పోసే పనులు పూర్తి చేశారు. ఎట్టకేలకు రోడ్డు నిర్మాణం పూర్తి కావడంతో కొత్త కరత్వాడ, పాత కరత్వాడ, పట్నాపూర్, సుర్దాపూర్, నక్కలవాడ, కొత్తపల్లె, లక్ష్మీపూర్, రేండ్లపల్లె, మర్లపల్లి, బాబెర, గురుదేవ్‌నగర్, దేవన్నపల్లె, చింతగూడ, నేరేడుపల్లె, నేరేడుపల్లెగూడ, కంటెగాం, బాబెరతండా, నిగిని గ్రామాల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు కైలాస్‌టేకిడితో పాటు మహారాష్ట్రలోని శివిని ప్రాంత వాసులు సంతోష పడుతున్నారు.

ఎమ్మెల్యే అనిల్‌కు ఘన సన్మానం

కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అనిల్ జాదవ్

తాంసి(తలమడుగు), జనవరి 16: సంక్రాంతి సంబురాల్లో భాగంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్‌ను మండల ప్రజాప్రతినిధులు శాలువాలతో సన్మానించారు. మండలంలోని సమస్యలను పరిష్కరించాలని వారు కోరారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. నాయకులు మొట్టె కిరణ్‌కుమార్, సర్పంచ్‌లు ఆనంద్‌రావ్, సర్పంచ్ రాంబాయి, ఉప సర్పంచ్ సూర్యభాను పాల్గొన్నారు.

తాంసి, జనవరి 16: హస్నాపూర్ గ్రామానికి చెందిన చింతలపెల్లి రవీందర్ రెడ్డి ఇటీవల మృతి చెందారు. బాధిత కుటుంబాన్ని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మంగళవారం పరామర్శించారు. సర్పంచ్ అలాలి జ్యోతి నర్సింగ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చందర్ రెడ్డి, ఎంపీపీ శ్రీధర్ రెడ్డి, పాల్గొన్నారు.

సభను విజయవంతం చేయాలి: ఎమ్మెల్యే బొజ్జు

ఇంద్రవెల్లి, జనవరి16: మండలకేంద్రంలో గణతంత్ర దినోత్సవాల సందర్భంగా దళిత సంఘాల ఆధ్వర్యంలో ఈనెల 26న నిర్వహించే సభను విజయవంతం చేయాలని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుపటేల్ పిలుపునిచ్చారు. ఉట్నూర్‌లోని ఆయన నివాసంలో దళిత సంఘాల నాయకులతో కలిసి సభ పోస్టర్లు మంగళవారం విడుదల చేశారు. అంబేద్కర్ మెమోరియల్ అసోసియేషన్ మండల కమిటీ అధ్యక్షుడు సోన్‌కాంబ్లే మనోహర్, ప్రధాన కార్యదర్శి కామ్‌రాజ్ వాగ్మారే, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు ముకాడే ఉత్తం, దళిత సంఘాల నాయకులు దిలీప్‌మోరే, మస్కే రాజ్‌వర్ధన్, కొండిబా, సత్యానంద్, జితేందర్, మసూద్, సునీల్, భాస్కర్, ఆచారే దత్తా, అతీష్ కుమార్, సాగర్, రాజు, జునైద్, తదితరులు పాల్గొన్నారు.

నార్నూర్,జనవరి16: మండలంలోని మహాగావ్ హనుమాన్ మందిరంలో నిర్వహించిన సప్తాహ కార్యక్రమానికి ఎమ్మెల్యే వెడ్మబొజ్జుపటేల్ సోమవారం పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. గ్రామపెద్దలు ఆయనకు స్వాగతం పలికి, సన్మానించారు. సర్పంచ్ రాథోడ్ యశ్వంత్‌రావ్, జాదవ్ రెడ్డి నాయక్, మడావి మాల్కుపటేల్, గ్రామపెద్దలు ఉన్నారు.

ఉట్నూర్ రూరల్, జనవరి 16: ఎమ్మెల్యే వెడ్మ బొజ్జును మంగళవారం తన నివాసంలో ఉమ్మడి ఆదిలాబార్ జిల్లా ఆదివాసీ సేనా నాయకులు కలిసి సన్మానించారు. ఆదివాసీ సేన రాష్ట్ర అధ్యక్షుడు కోవ దౌలత్ రావు, ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు రాయసిడాం జంగు, రాష్ట్ర నాయకుడు పెందోర్ విశ్వనాథ్, ఎంప్లాయిస్ ఫెడరేషన్ జిల్లా కన్వీనర్ తొడసం భూమ, జిల్లా సలహాదారుడు ఉయిక లక్ష్మణ్, కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్షుడు కొడప వామన్ రావు, సెడ్మకి భీంరావు, ఉయిక శ్యాంరావు, మెస్రం సుదర్శన్, సెడ్మకి కాశీరాం, మడావి వెంకటేశ్, గంగారాం, పెందూర్ శంకర్, కుంరం చత్రుఘన్, వెడ్మ చంపత్‌రావు, ఉర్వేత గోవింద్‌రావు, కోట్నాక్ కేశవ్, గోవింద్, రాము, లాల్‌షావు, జాకు, రాందాస్, మారుతి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రధాన కార్యదర్శికి సన్మానం

కొండూరు గంగాధర్‌ను సన్మానిస్తున్న ట్రస్ట్ చైర్మన్ దుర్గం శేఖర్, సభ్యులు

ఎదులాపురం, జనవరి16: ఆదిలాబాద్ జిల్లా నుంచి తెలంగాణ నాలుగో తరగతి ఉద్యోగుల కేంద్ర సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కొండూరు గంగాధర్ నియమితులవడం జిల్లాకే గర్వకారణమని దుర్గం ట్రస్ట్ చైర్మన్ దుర్గం శేఖర్ అన్నారు. స్థా నిక ట్రస్ట్ కార్యాలయంలో కొండూరు గంగాధర్‌కు మంగళవారం పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా దుర్గం శేఖర్ మాట్లాడుతూ.. భవిష్యత్‌లో మరింత ఉన్న పదవులు పొందాలని ఆకాంక్షించా రు. తనపై నమ్మకంతో ఇచ్చిన బాధ్యతను సక్రమంగా నెరవేరుస్తానని గంగాధర్ పేర్కొన్నారు. ట్రస్ట్ సభ్యులు మదాస్తు మహేందర్, మోహన్ యాదవ్, అనుదీప్, సూరజ్, సంజీవ్‌కుమార్, భగవాండ్లు, శ్రీకాంత్, త్రినాథ్ తదితరులున్నారు.

ఆధ్యాత్మికతను అలవర్చుకోవాలి

నార్నూర్, జనవరి 16: ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికతను అలవర్చుకోవాలని జడ్పీ చైర్మన్ రాథోడ్ జనార్దన్ అన్నారు. మండలంలోని మహాగావ్ గ్రామంలో మంగళవారం నిర్వహించిన సప్తాహ ముగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. హనుమాన్ మందిరంలో ప్రత్యేక పూజలు చేశారు. గణేశ్ మహారాజ్ కీర్తనం ఆలపించారు. నేటి తరం ఆధ్యాత్మిక మార్గంలో నడువాలన్నారు. పిల్లలను ఉన్నత చదువుల్లో ప్రయోజకులు చేయాలని తల్లిదండ్రులకు సూచించారు. ఐటీడీఏ ఈఈ భీంరావ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ జాదవ్ శ్రీరామ్‌నాయక్, మాజీ జడ్పీటీసీ రూపావతి జ్ఞానోబా పుష్కర్, సర్పంచ్ రాథోడ్ యశ్వంత్, జాదవ్ రెడ్డి నాయక్, డీఎస్పీ చౌహాన్ రఘునాథ్, నాయకులు జాడే నాగోరావ్, సకారాం మహారాజ్, దశరథ్ మహారాజ్,భక్తులు పాల్గొన్నారు.

'రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్'లో తృతీయస్థానం

ఆసిఫాబాద్ టౌన్, జనవరి16 : కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని గిరిజన ఆశ్రమ ఆదర్శ క్రీడా బాలికల పాఠశాలలో నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి అండర్-19 బాలికల హ్యాండ్ బాల్ పోటీలు మంగళవారం ముగిశాయి. రంగారెడ్డి జట్టు విజేతగా నిలువగా, వరంగల్ ద్వితీయ స్థానంలో, ఆదిలాబాద్ జట్టు తృతీయ స్థానంలో నిలిచింది. ఈ నెల 27 నుంచి బిహార్‌లో జరిగే జాతీయస్థాయి పోటీల్లో క్రీడాకారులు పాల్గొననున్నారు.

వైద్య శిబిరం

ఆదిలాబాద్ రూరల్, జనవరి 16: మండలంలోని అంకోలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని పిప్పల్‌ధరి సబ్ సెంటర్ పరిధిలోని బుర్కి గ్రామంలో ప్రధాన మంత్రి జన్-మన్ ప్రోగ్రాంలో భాగంగా మొబైల్ మెడికల్ యూనిట్ క్యాంపు నిర్వహించినట్లు డాక్టర్ సర్ఫరాజ్ తెలిపారు. 62 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఆరోగ్య కార్యకర్తలు పవర్ ప్రేమ్‌సింగ్, ముయ్యాల మోతి, ల్యాబ్ టెక్నీషియన్ సుష్మ, స్టాఫ్ నర్స్ సుజాత, పాల్గొన్నారు.

రేపు పరిష్కార వేదిక

బోథ్, జనవరి 16: ఇచ్చోడ, బోథ్, నేరడిగొండ, బజార్‌హత్నూర్ మండలాల విద్యుత్ వినియోగదారులకు ఈనెల 18న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఇచ్చోడ విద్యుత్ కార్యాయంలో వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక నిర్వహిస్తున్నట్లు ఏడీఈ ఎన్.సుబ్రమణ్యం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయా మండలాల వినియోగదారులకు విద్యుత్ శాఖాపరమైన సమస్యలుంటే, ఈనెల 18న కార్యాలయానికి వచ్చి పరిష్కరించుకోవాలని కోరారు.

ముక్తాపూర్‌లో దుప్పట్లు పంపిణీ చేస్తున్న కుమ్ర ఈశ్వరీబాయి

సమస్యల పరిష్కారానికి కృషి

నార్నూర్,జనవరి16: కొలాం గిరిజనుల సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు కుమ్ర ఈశ్వరీబాయి అన్నారు. మండలంలోని తాడిహత్నూర్ పంచాయతీ పరిధిలోని ముక్తాపూర్‌లో 30 కుటుంబాలకు మంగళవారం దుప్పట్లు పంపిణీ చేశారు. గ్రామస్తులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కొలాం గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. చలి తీవ్రత నేపథ్యంలో ఈ దుప్పట్లు పంపిణీ చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో రాంజీ గోండ్ ఆశయ సాధన సమితి చైర్మన్ మర్సుకోల తిరుపతి, సిడాం లక్ష్మణ్ పటేల్, ఆత్రం నాగోరావ్, రాంశావ్,సోనేరావ్, ఆత్రం నాగుబాయి తదితరులున్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

జైనథ్, జనవరి 16: మండలంలోని ఆకుర్ల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త నెక్కొం రమేశ్ భార్య ఇటీవల మృతి చెందగా, బాధిత కుటుంబాన్ని మాజీ మంత్రి జోగు రామన్న సోమవారం పరామర్శించారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట దివాకర్ సర్దార్, గౌరీ విఠల్, దీపక్ పాటిల్ ఉన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

తాంసి(భీంపూర్), జనవరి 16: ఆర్మూర్‌లో జరుగుతున్న రాష్ట్రస్థాయి ఎస్జీఎఫ్ సాఫ్ట్‌బాల్ పోటీల్లో మండలంలోని అర్లి(టీ) జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు పాల్గొంటున్నారు. జోనల్ స్థాయి పోటీల్లో పాఠశాలకు చెందిన జీ దుర్గాప్రసాద్, కే నందకిషోర్ ప్రతిభ చూపి 14 ఏండ్ల బాలుర విభాగంలో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పీఈటీ స్వామి తెలిపారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు శ్రీధర్ రెడ్డి, సర్పంచ్ గొల్లి రమాబాయి లస్మన్న, ఎస్ఎంసీ చైర్మన్ సురేందర్, గ్రామస్తులు, ఉపాధ్యాయులు అభినందించారు.

వృద్ధురాలికి ఆశ్రయం

వృద్ధురాలిని తీసుకెళ్తున్న స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు

భీంపూర్, జనవరి 16: పేదరికం, వృద్ధాప్యంలో ఒంటరిగా మిగిలిన నిస్సహాయురాలికి ఆదిలాబాద్ వృద్ధాశ్రమం ఆశ్రయం ఇచ్చింది. భీంపూర్ మండలం అర్లి(టి) కి చెందిన పార్వతీబాయి భర్త కొన్నేళ్ల క్రితమే మృతిచెందాడు. ఈమె కూలీగా పని చేసుకుంటూ మానసిక స్థితి బాగాలేని కొడుకుని సంరక్షించుకుంటూ ఉండేది. అయితే ఇటీవల ఈమె కుమారుడు ఎటో వెళ్లిపోయాడు. దీంతో మనోవ్యథతో మంచం పట్టింది. గ్రామస్తులే స్థానికంగా వైద్యం చేయించారు. కొన్నాళ్లు రోజుకొకరుగా అన్నం పెడుతున్నారు. ఆదిలాబాద్‌లోని కేఆర్కే కాలనీలో ఉన్న వృద్ధాశ్రమం వారు మంగళవారం అర్లి(టి) గ్రామానికి వచ్చి సర్పంచ్ గొల్లి రమాబాయి , గ్రామపెద్దలు లస్మన్న , విఠల్, అంబారావు, అశోక్ తదితరులతో మాట్లాడారు. ఆశ్రయం నిర్వాహకుడు సురేందర్ తదితరులు తమ వాహనంలో ఈ వృద్ధురాలిని తమతో తీసుకెళ్లి ఆశ్రయం కల్పించారు. వృద్ధురాలిని కంటికి రెప్పలా చూసుకుంటామని భరోసా ఇచ్చారు.

గోదాదేవి కల్యాణం

జైనథ్, జనవరి 16: జైనథ్‌లోని లక్ష్మీనారాయణ స్వామి ఆలయంలో మంగళవారం గోదాదేవి కల్యాణోత్సవాన్ని భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. గోదాదేవి ఉత్సవ విగ్రహాలను అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. గోదాదేవి ప్రత్యేకతను ఆలయ అర్చకుడు ధీరజ్‌కుమార్ వివరించారు. ప్రత్యేక భజన కార్యక్రమాన్ని నిర్వహించారు. మండలంలోని కూర గ్రామంలోని శ్రీవేంకటేశ్వర ఆలయంలో గోదాదేవి కల్యాణోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఆయా చోట్ల పెద్ద సంఖ్యలో గ్రామస్తులు మహిళలు, పాల్గొన్నారు.

సద్వినియోగం చేసుకోవాలి

ఉట్నూర్, జనవరి 16: ఆర్‌సెటీ ఆధ్వర్యంలో టూ వీలర్ శిక్షణ పొందిన యువకులు శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని ఆ సంస్థ డైరెక్టర్ లక్ష్మణ్ పేర్కొన్నారు. మండల కేంద్రంలో శిక్షణ పొందిన యువకులతో ఉచిత సర్వీసింగ్ సెంటర్ మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతకు ఉపాధి కల్పించడంలో భాగంగా గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో ఎంపిక చేసిన యువకులకు 29 రోజులు శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. సంస్థ శిక్షకులు ఆశన్న, మల్లయ్య, సతీశ్, మెకానిక్ షకీల్ ఉన్నారు.

గ్రంథాలయానికి విరాళం అందజేత

మాట్లాడుతున్న జడ్పీటీసీ గోక గణేశ్ రెడ్డి

తాంసి(తలమడుగు), జనవరి 16: మండలంలోని రుయ్యాడి గ్రామ విద్యార్థుల విజ్ఞప్తి మేరకు గ్రంథాలయంలోని స్టడీ మెటీరియల్ కోసం జడ్పీటీసీ గోక గణేశ్ రెడ్డి రూ.40 వేలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మౌలిక వసతుల కోసం జడ్పీటీసీ నిధుల నుంచి రూ..లక్ష కేటాయించినట్లు తెలిపారు. యువకులు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించేలా పట్టుదలతో చదవాలన్నారు. అనంతరం జడ్పీటీసీని గ్రామస్తులు ఘనంగా శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో నాయకులు లోక ప్రవీణ్ రెడ్డి, దివాకర్, లింగారెడ్డి, పోతారెడ్డి చైతన్య, విద్యార్థులు పాల్గొన్నారు.

దీక్షభూమి సందర్శన

నార్నూర్, జనవరి 16: మండలంలోని కొత్తపల్లి (హెచ్) జాతీయ బంజారా సేవాలాల్ మహారాజ్ దీక్ష భూమిని మంగళవారం సినీనటుడు అభినవ్ సర్దార్ కేతావత్ సందర్శించారు. ఆలయ కమిటీ సభ్యులు స్వాగతం పలికారు. దీక్షగురువు ప్రేమ్‌సింగ్ మహారాజ్ ఆశీస్సులు తీసుకున్నారు. ఆలయ సన్నిధిలో ప్రత్యేక పూ జలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దీక్ష భూమిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. అనంతరం భీంపూర్‌లోని శనేశ్వర ఆలయాభివృద్ధికి రూ.1, 01,116 విరాళం అందజేశారు. ఈయన వెంట రాథోడ్ దినేశ్, రాథోడ్ జగన్నాథ్, జా దవ్ జైవంత్‌రావు, మాజీ సర్పంచ్ రాథోడ్ రాజు నాయక్, హీరు నాయక్, గుణవంత్‌రావ్, కైలాస్, సంతోష్, కిరణ్, రాజు పవార్, గజేందర్ ఉన్నారు.

యువకుడి మృతి

ఎదులాపురం, జనవరి 16: ఆదిలాబాద్ పట్టణంలోని బొక్కల్‌గూడలో నివాసం ఉంటూ మసూద్ నగర్‌లో సైకిల్‌ట్యాక్స్ నడిపే ఖాజా మొయినొద్దీన్ (23) సోమవారం రాత్రి మృతి చెందాడు. వన్ టౌన్ సీఐ కే. సత్యనారాయణ తెలిపిన వివరాల ప్రకారం.. సోమవారం రాత్రి మొయినొద్దీన్ ఇంటి నుంచి బయటకు వెళ్లాడు. పది నిమిషాల తర్వాత తిరిగి వచ్చాడు. ఆ తర్వాత ఇంట్లో స్పృహ తప్పి పడిపోయాడు. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే రిమ్స్‌కు తరలించగా, అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు. అక్కయ్య రుక్సార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ కలీం కేసు నమోదు చేశారు. తన తమ్ముడిని ఎవరో హత్య చేసి ఉంటారని , తమకు బంధువులతో భూ వివాదాలు ఉన్నాయని ఆమె ఫిర్యాదులో పేర్కొన్నారు.

ఊరూరా సంక్రాంతి సంబురాలు

ఇచ్చోడ, జనవరి 16: మండలంలోని బోరిగామ గ్రామపంచాయతీ పరిధిలోని శ్రీరామ లక్ష్మణ ఆలయ జైశ్రీరామ్ గోశాలలో కనుమ పండుగ సందర్భంగా భక్తులు శ్రీకృష్ణ, గోపూజలు నిర్వహించారు. బూరెలు, అరటిపండ్లు నైవేద్యంగా తినిపించారు. భక్తులకు ప్రసాద వితరణ చేశారు. సినీ నటుడు, దర్శకుడు, సామాజిక వేత్త కేతావత్ అభినవ్ సర్దార్ ఈ గోశాలను సందర్శించారు. జై శ్రీరామ్ గోశాల నిర్వాహకుడు రాజేశ్, ఆత్మారాం నాయక్, సాయిరామ్ నాయక్, సర్పంచ్ భీమ్‌రావ్ పాల్గొన్నారు.

భీంపూర్, జనవరి16: మండలంలో మంగళవారం కనుమ పండగ ఘనంగా నిర్వహించుకున్నారు. కరంజి, అంతర్గాం, ధనోరా తదితర గ్రామాల ప్రజలు సమీప పెన్‌గంగ, మహారాష్ట్ర ఉన్‌కేశ్వర్ క్షేత్రాలకు వెళ్లి పుణ్యస్నానాలు ఆచరించారు. రైతులు, పశువుల కాపరులు చేలలో భీమన్న దేవర చెంత ఇప్పచెట్ల కింద పానింగాల నైవేద్యాలు చేశారు. రైతులు తమ ఆవులు, ఎద్దులు, గేదెలు, మేకల మందల కాపరులకు దక్షిణ ఇచ్చారు.

మెరిసిన జిల్లా నాట్య కళాకారిణి

నృత్యమాల నాట్య కళా వెల్ఫేర్ సొసైటీ, సిరి ఆర్ట్స్ అకాడమీ వారు సంయుక్తంగా నిర్వహించిన సంక్రాంతి సంబరాలు-2024 వేడుకల్లో ఆదిలాబాద్ జిల్లాకేంద్రానికి చెందిన నాట్య కళాకారిణి చుక్కబొట్ల కావ్య ప్రతిభ చూపారు. ఆదిలాబాద్ పట్టణంలోని చించర్‌వాడ కాలనీకి చెందిన చుక్కబొట్ల కావ్య హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో మంగళవారం జరిగిన ఉత్సవాల్లో కూచిపూడి విభాగంలో బ్రహ్మాంజలి పాటపై ప్రదర్శించిన నృత్యానికి నాట్య మయూరి అవార్డు వరించింది. నిర్వాహకుల చేతుల మీ దుగా అవార్డును అందుకున్నారు. కాగా శిక్షకురాలు ఏకవీర శిష్యరికంలో ఆమె నాట్యాన్ని ప్రదర్శించారు. కుటుంబ సభ్యులు చుక్కబొట్ల విజయ, నవీన్, గంగాధర్, శ్రావ్య ఉన్నారు. మం డలంలో సంక్రాంతి అంతటా ఘ నంగా నిర్వహించుకున్నారు. చిన్నారులు, యువతీయువకులు గాలి పటాలను ఎగురవేస్తూ ఉత్సాహంగా గడిపారు.

ప్రతిభ చూపిన కావ్య

జైనథ్, జనవరి 16: మండలంలోని బోరి, సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇండ్ల ముందు రంగవల్లులతో అలంకరించారు. సంక్రాంతి సందర్భంగా నువ్వుల బూరెలు, పిండి వంటకాలు చేసుకున్నారు. కాగా సిర్సన్న గ్రామంలో సోమవారం సూపర్ స్పీడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులను ప్ర దానం చేశారు. కార్యక్రమంలో ఊశన్న, ఉప సర్పంచ్ కాశీరాం, కంపెనీ ప్రతినిధులు, అరవింద్ రెడ్డి, గంగన్న, ఊశన్న పాల్గొన్నారు.

ఉట్టి కొడుతున్న యువకులు

యువజన సంఘం ఆధ్వర్యంలో..

తాంసి, జనవరి 16: మండలకేంద్రంలో సోమవారం కళ్లకు గంతలు కట్టుకొని ఉట్టికొట్టే పోటీలను జ్ఞానోదయ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. విజేతగా నిలిచిన గణేశ్‌కు నగదు బహుమతిని బీసీ యువజన విభాగం మండలాధ్యక్షుడు దారవేణి రాఘవేంద్ర ప్రదానం చేశారు. సర్పంచ్ స్వప్నారత్న ప్రకాశ్, యువజన సంఘం నాయకులు రాజశేఖర్ రెడ్డి, సంతోష్, ప్రవీణ్, రాజు, దశరథ్ పాల్గొన్నారు. మండలకేంద్రంలోని రామేశ్వరాలయంలో వీడీసీ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. మొదటి బహుమతి సాధించిన వారికి డ్రెస్సింగ్ టేబుల్‌ను సర్పంచ్ స్వప్నా రత్న ప్రకాశ్ అందజేశారు. కార్యక్రమంలో వీడీసీ అధ్యక్ష, కోశాధికారులు చిన్న రాంరెడ్డి, పరమేశ్, ఉప సర్పంచ్ కాంత్ రెడ్డి, రజినీకాంత్ రెడ్డి, వెంకట్ రెడ్డి, మహేందర్ రెడ్డి, నారాయణ రెడ్డి, రామన్న యాదవ్ పాల్గొన్నారు.